**Sakshi, Hyderabad, July 30, 2010**

# ‘సవాళ్లను ఎదుర్కోవాలి’

బర్కత్‌పుర, న్యూస్‌లైన్: సవాళ్లను ఎదుర్కోవడం ద్వారా భవిష్యత్‌లో రాణించవచ్చని ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రత్నప్రభ పేర్కొన్నారు. గురువారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో టీసీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఫిట్‌జీ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు ప్రథమ స్థానంలో,లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. టీసీఎస్ రీజనల్ ఉపాధ్యక్షుడు వి.రాజన్య, సీఈఓ ఎన్. చంద్రశేఖరన్‌లు విజేతలను అభినందిచారు.